పోరాట యోధుడు సర్దార్ పాపన్నగౌడ్

అంబర్‌పేట, ఆగస్టు 18: తెలంగాణ మొదటి బహుజన వీరుడు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు.

● అంబర్‌పేట ఛే నెంబర్ చౌరస్తాలో బీజేపీ గోల్నాక డివిజన్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు జరిగాయి. ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఎం.శ్యాంరాజ్, డివిజన్ అధ్యక్షుడు బి.రవీందర్‌గౌడ్, నాయకులు బి.ఈశ్వర్, జి.జంగయ్య, శ్రీధర్‌గౌడ్, రాజేష్, గోపాల్, హరి తదితరులు పాల్గొన్నారు.

● బాగ్‌అంబర్‌పేట డివిజన్ రెడ్ బిల్డింగ్ వద్ద బీజేపీ డివిజన్ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుళర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వంజరి రవీందర్, మాజీ కార్పొరేటర్ ఎన్.సాంబశివగౌడ్, చుక్కజగన్, డా.హరిచరణ్, ఈఎస్ ధనుంజయ, ఇ.అజయ్‌కుమార్, పి.గోవర్ధన్‌రెడ్డి, డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో కూడా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కె.పి.మురళీకృష్ణ, గౌడ సంఘం ప్రతినిధులు బి.లింగంగౌడ్, లక్ష్మణ్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, మేదర సంఘం రాష్ట్ర నాయకుడు పిల్లి బాలరాజ్ లు పాల్గొని పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుళర్పించారు.

●అలీకేఫ్ చౌరస్తాలో పాపన్నగౌడ్ చిత్రపటానికి అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ నివాళులర్పించారు.

● **కాచిగూడ:** సుభాశ్‌పటేల్‌గౌడ్ ఆధ్వర్యంలో కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ నింబోలిఅడ్డా చౌరస్తాలో నిర్వహించి, చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, కృష్ణకుమార్, క్షీర్‌సాగర్,అరవింద్,బాబాన్న,దిలీప్,ఆనంద్‌కుమార్,మల్లికార్జున్, రవి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట ఛే నెంబర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జి.ఆనంద్‌గౌడ్ తదితరులు

అలీకేఫ్ చౌరస్తాలో పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్

సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుభాశ్‌పటేల్,కార్పొరేటర్ ఉమా తదితరులు

కార్పొరేటర్‌కు ఆహ్వానం

కుస్తీ పోటీలకు కార్పొరేటర్‌ను ఆహ్వానిస్తున్న నిర్వాహకులు

అబిడ్స్, ఆగస్టు 18: లాలా పహిల్వాన్, బాలాజీ పహిల్వాన్ మెమోరియల్ కుస్తీ పోటీలకు గోషామహల్ కార్పొరేటర్ లాలాసింగ్‌ను ఆదివారం ఆయన నివాసంలో నిర్వాహకులు కలిసి ఆహ్వానించారు. జాలి హనుమన్ కులీ కుతుబ్‌షా మినీ స్టేడియంలో నాలుగు రోజుల పాటు జరిగే ఈ కుస్తీ పోటీలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుస్తీ పోటీ నిర్వాహకులు శంకర్‌సింగ్, పర్వేష్‌సింగ్, రాజాసింగ్, పృథ్వీరాజ్‌సింగ్, అమర్‌దీప్‌సింగ్, విపిన్, ప్రదీప్, అక్షయ్, సాహు, అనంత్‌కుమార్ పాల్గొన్నారు.

యాదవులకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌ను సన్మానిస్తున్న వినోద్‌యాదవ్,తదితరులు

కాచిగూడ: యాదవ కుటుంబాలకు జీవన ఆధారమైన పాల వ్యాపారాలు చేసుకోవడానికి, గేదెల కొనుగోలుకు ప్రభు త్వం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ఓబీసీ మో ర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ అన్నారు. ఆదివారం రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్‌కు సన్మాన కార్యక్రమాన్ని కాచిగూడలో నిర్వహించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారానికై అనిల్‌కుమార్‌యాదవ్ కృషి చేయాలన్నారు.

గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయం బోనాల కులవృత్తుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన తంగడ్‌పల్లి శివశంకర్ ఆదివారం కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్‌ను కలిసి సన్మానించారు. -మెహిదీపట్నం

గంగ తెప్పోత్సవంలో పాల్గొన్న పలువురు కార్పొరేటర్లు

గంగ తెప్పోత్సవంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

వైభవంగా గంగ తెప్పోత్సవం శోభాయాత్ర

అంబర్‌పేట, ఆగస్టు 18: అంబర్‌పేట నియోజకవర్గం, గోల్నాకలోని వీరన్నగుట్టలో గంగ తెప్పోత్సవం శోభాయాత్ర ర్యాలీ వైభవంగా జరిగింది. ఈ ర్యాలీని నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, వై.అమృత తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా ఉన్నప్పుడు అంబర్‌పేట డివిజన్‌లోని గాంధీబొమ్మ వద్ద ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయాల్సిందిగా మేయర్‌ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మైలారం రాజు, పెంటం రాజు, సాయి, దిలీప్‌రాజ్, ఉదయ్‌కిరణ్, భాస్కర్‌గౌడ్, రసమల అనిల్, అజయ్ పాల్గొన్నారు.

అబిడ్స్: గంగ తెప్పోత్సవం కార్యక్రమాన్ని ట్యాంక్‌బండ్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ ఉత్సవంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

21న దివ్యాంగుల ధర్నా

చిక్కడపల్లి, ఆగస్టు 18: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో దివ్యాంగుల ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21 ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో ధర్నా నిర్వహించడం జరుగుతుందని డెవలప్‌మెంట్ సొసైటీఫర్ ద డెఫ్(డీఎస్‌డీ) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని డీఎస్‌డీ కార్యాలయంలో మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేయూత పథకం ద్వారా దివ్యాంగులకు ఫించన్లు రూ.4016 నుంచి పెంచి రూ. 6వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం నిర్వహిస్తున్న ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో దివ్యాంగులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ కో-కన్వీనర్ వెంకటేశ్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి,ఆగస్టు 18: సీఎంఆర్ఎఫ్‌ను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్లకి చెందిన లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు రూ. 5 లక్షల 30 వేలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్ల అధ్యక్షులు వై.శ్రీనివాస్, వల్లాల శ్యామ్ యాదవ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్, తెలంగాణ హౌస్‌ఫెడ్ డైరెక్టర్ కిషన్ రావు, పార్టీ నాయకులు మహ్మద్ అలీ, శివకుమార్ యాదవ్, శంకర్‌గౌడ్, వల్లాల రవి యాదవ్, ప్రవీణ్ ముదిరాజ్,ప్రవీణ్ పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాల్లోకి రావాలి

బైగొండి లలితకు కురుమ మహిళా సమితి పత్రాన్ని అందజేస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, భాగ్యలక్ష్మి,తదితరులు

కాచిగూడ: మహిళలు రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. కురుమ మహిళా సమితి అధ్యక్షురాలు బైగొండి లలిత ఆధ్వర్యంలో తెలంగాణ కురుమ మహిళా సమితి కార్యాలయాన్ని ఆదివారం హర్యానా గవర్నర్ ప్రార ంభించారు. అనంతరం బైగొండి లలిత మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వ పథకాలు అందిన రోజే దేశంలో మార్పు వస్తుందని, కురుమ మహిళలకు రూ.5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీ య ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం. భాగ్యలక్ష్మి, స్వప్న, స్రవంతి,అంబికా, విజయలక్ష్మి, మమత, సాయి మారి,లత,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు

కాచిగూడ,ఆగస్టు 18: ఆర్టీసీ కార్మికుల జీవితాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో కె.యాద య్య, ఎస్.సురేశ్‌బాబు, బి.యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం మధ్యాహ్నం లంగర్‌హౌస్ రింగ్ రోడ్డు ప్రాంతంలో కురిసిన వర్షం రోడ్డుపై నిలవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. సమాచారం అందుకున్న లంగర్‌హౌస్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య తన సిబ్బందితో కలిసి ప్రధాన రోడ్లపై నిలిచిన వర్షం నీటిని క్లియర్ చేశారు.
- మెహిదీపట్నం ఆగస్టు 18

ఆగాపురా ప్రాంతంలోని సర్వే నంబర్ 36,37,38లో ధోబీఘాట్ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి వచ్చిన అక్రమార్కులను అడ్డుకొని అది ప్రభుత్వ స్థలంగా గుర్తించి ప్రభుత్వ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. - మెహిదీపట్నం

ముషీరాబాద్ టూవీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా నాగరాజు

చిక్కడపల్లి: ముషీరాబాద్ టూవీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఆదివారం నాగరాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం.జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జగదీశ్‌లతో కలిసి అసోసియేషన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

ప్లాట్‌ఫారంపై వ్యక్తి మృతి

కాచిగూడ,ఆగస్టు 18: అనారోగ్యంతో ప్లాట్‌ఫారంపై గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి(35)ఆదివారం అనారోగ్యంతో కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం-3, పిల్లర్ నెంబర్ 12 దగ్గర మృతిచెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి వివరాల కోసం 8712568495లో సంప్రదించాలని కోరారు.

గంజాయి స్వాధీనం

అబిడ్స్, ఆగస్టు 18: ధూల్‌పేట్ ఆపరేషన్‌లో భాగంగా ఎక్సైజ్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో 1.7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్టీఎఫ్ టీం లీడర్ ఎన్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం లోధా భవన్ నుంచి హజారి హోటల్ మధ్యలో వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు గంజాయిని రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు వారి వాహనాన్ని ఆపి సోదా చేయగా 1.07 కిలోల గంజాయి లభించగా స్వాధీనం చేసుకున్నారు. రవాణా చేస్తున్న అప్పర్ ధూల్‌పేట్‌కు చెందిన నవీన్ సింగ్, గౌతమ్ సింగ్‌లను అరెస్ట్ చేశారు. ఈ వాహన తనిఖీలలో ధూల్‌పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్, ఎస్టీఎఫ్ సిబ్బంది భాస్కర్‌రెడ్డి, శ్రీధర్, అజిత్ ప్రకాశ్, రాకేష్, రాహుల్, ప్రభు, వాసు పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడిన నిందితులు

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

ఉస్మానియాలో నిర్వహించిన బోనాల వేడుకలలో భాగంగా శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డుల సంఘం ప్రతినిధులు శివరాజ్,సందీప్ తదితరులు

సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో నిర్వహించిన బోనాల వేడుకలలో భాగంగా బోనమెత్తిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ నితీషలు తదితరులు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 18: బోనాల వేడుకలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం దవాఖాన ఆవరణలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో శానిటేషన్,సెక్యూరిటీ ఉద్యోగుల ఆధ్వర్వంలో బోనాల వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె,డీఎంహెచ్‌వో డాక్టర్ నితీషతో పాటు ఇతర మహిళా ఉద్యోగిణులతో కలిసి బోనమెత్తారు. డప్పువాయిద్యాల మధ్య శివసత్తుల నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి వడి బియ్యం సమర్పించారు.అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సభ్యులు బాలరాజు,విజయ్,బాబు,రాజశేఖర్,వినోద, కమల, పద్మ, స్వరూప, మంజుల,రాజేశ్వరి,ముఖేష్,వహాబ్,రామ్‌చందర్, సంతోష్, జమాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియాలో ఘనంగా బోనాలు

ఉస్మానియా దవాఖానలో సెక్యూరిటీ గార్డుల సంఘం ఆధ్వర్యంలో బోనాలు నిర్వహించారు.ఏఐటీయూసీ సంఘం ఉస్మానియా శాఖ అధ్యక్షులు ఎం శివరాజ్,ప్రతినిధులు సందీప్,ఓం ప్రకాష్,కె సురేష్,జి మహేశ్వర్ తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలను కనుల పండువగా నిర్వహించారు.

ఆకట్టుకున్న శివ సత్తుల నృత్యాలు

జాంబాగ్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో..

అబిడ్స్:జాంబాగ్‌లోని గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రావణ మాసం బోనాలను ఘనంగా నిర్వహించారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆనంద్ కుమార్ గౌడ్ బోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ గంగ పుత్ర సంఘం నాయకులు ప్రకాశ్, పెంటయ్య, కిట్టు, గులాబ్ శ్రీను, వాసు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాంబాగ్‌లోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో..

బాలిక అదృశ్యం

ఆక్రుతి (ఫైల్)

కాచిగూడ,ఆగస్టు 18: షాపునకు వెళ్లిన బాలిక అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై డి.సుభాశ్ వివరాల ప్రకారం కాచిగూడలోని ఇసామియబజార్‌కు చెందిన కైలాశ్ కూతురు ఆర్.ఆక్రుతి(13)ఆదివారం దుకాణానికి వెళ్లిన ఆక్రుతి తిరిగి రాకపోవడంతో కలత చెందిన కుటుంబ సభ్యులు స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తండ్రి కైలాశ్ కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు మి స్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

ఎస్ఐ జమాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

రవీంద్రభారతి,ఆగస్టు 18: నగరంలోని బోరబండకు చెందిన న్యాయవాది సంతోష్‌కుమార్‌పై అకారణంగా దౌర్జన్యం చేసి, తీవ్ర పరుషపదజాలంతో దూషించి దాడి చేసిన ఎస్ఐ జమాల్‌ను సస్పెండ్ చేయాలని, బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి రమేష్, సురేష్‌గౌడ్‌లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి కోర్టులో ప్రాక్టిస్ చేస్తున్న పి.సంతోష్‌కుమార్ ఇంటికి ఈ నెల 16న ఉదయం ఎస్ఐ జమాల్ తన సిబ్బందితో వచ్చి గేట్లు తన్నుకుంటూ వచ్చి అతడిపై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.

మహిళా డాక్టర్‌ను హత్య చేసిన వారిని శిక్షించాలి

ర్యాలీలో పాల్గొన్న ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టరేట్ డాక్టర్ సుచరిత రెడ్డి, వైద్యులు తదితరులు

చిక్కడపల్లి,ఆగస్టు18: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తాలో డ్యూటీ లో ఉన్న మహిళా డాక్టర్‌పై లైంగిక దాడి చేసి హత్య చేసిన ఘటనను నిరసిస్తూ ప్రసూతి,గైనకాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు డాక్టర్లు శాంతకుమారి, సుభాకర్‌లు మాట్లాడుతూ నిందితులను రాజకీయాలకు అతీతంగా కఠినంగా శిక్షించాలన్నారు. దేశంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పటిష్టమైన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రుల్లో డాక్టర్లు విధులు నిర్వహించే చోట కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు రక్షణ కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ మహిళా డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాండిల్ ర్యాలీ

కోల్‌కత్తాలో చోటు చేసుకున్న పీజీ వైద్యురాలి అత్యాచారం సంఘటన నిరసనగా ఆదివారం బాగ్‌లింగంపల్లిలో వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సుచరిత రెడ్డి మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

హిందువులపై దాడులు అమానుషం

హిందూ ఆక్రోష్ ర్యాలీలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 18: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు అమానుష ఘటనలకు పరాకాష్ట అని తక్షణమే దాడులను నిలిపివేయాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు.ఈ మేరకు ఆదివారం హిందూ సమస్త సమా జ్ ఆధ్వర్యంలో కోఠిలోని బాలాగంగాధర్ తిలక్ విగ్రహం నుంచి కాచిగూడ చౌరస్తాలోని వీర సావర్కర్ విగ్రహం వరకు హిందూ ఆక్రోష్ ర్యాలీని నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాజాసింగ్ విచ్చేసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందూ దేవాలయాలపై, హిందువులపై దాడులు, మారణహోమానికి పాల్పడటం అమానుషమన్నారు. దే శ ప్రధాని నరేంద్ర మోదీ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హెచ్చరించిన అనంతరమే ఆ దేశం లో హిందువులపై దాడు లు నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.